**తెలుగు రాష్ట్రాలలో** ప్రఖ్యాతిగాంచిన ఫ్యాషన్ డిజ్కైనర్, యంగ్ అండ్ డైనమిక్ ఎంట్రపెన్యూర్‌గా పేరుగాంచిన శశి వంగపల్లికి చెందిన 'ముగ్ధ' షాపింగ్ మాల్(పట్టు చీరల షోరూం) నేడు ఖమ్మం గుమ్మంలో అట్టహాసంగా ప్రారంభం కానుంది. తెలుగు సినిమా ప్రపంచంలోని ప్రముఖ నటీమణుల గుండె చప్పుడుగా పేరుగాంచిన, మహిళా లోకం మెచ్చిన పట్టు చీరల అతిపెద్ద ప్రపంచంగా చెపుకునే 'ముగ్ధ' షోరూం 24వ బ్రాంచ్ ఖమ్మం గుమ్మంలో గురువారం అడుగుపెడుతుం డటంతో అతివలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. వినూత్నమైన రీతిలో అచ్చం దేవాలయాన్ని తలపించేలా రూపుదిద్దుకున్న ముగ్ధ షాపింగ్ మాల్ ఖమ్మం పట్టణ ప్రజలను మంత్ర ముగ్ధులను చేస్తోంది. శశివంగపల్లితో పాటుగా ప్రముఖ సినీ నటి హనీరోజ్ నేడు (23-02-2023 గురువారం) ఖమ్మంలో 'ముగ్ధ' షోరూంను ప్రారంభించేందుకు ముఖ్య అతిథిగా విచ్చేస్తున్నారు. ఇందుకు అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయి. 23వ బ్రాంచిగా నిజామాబాద్‌లో తన శాఖను విస్తరించిన మరుసటి రోజే 24గంటల్లోనే ఖమ్మం షోరూంను ప్రారంభించి 'ముగ్ధ' యాజమాన్యం వస్త్ర వ్యాపారంలో తమ దూకుడును పెంచి 'తగ్గేదేలే...' అంటూ తన ప్రస్థానాన్ని ముందుకు తీసుకెళు తున్నారు. పట్టు చీరల వ్యాపారంలో తమదే అగ్రస్థానమని చెప్పకనే చెపుతున్నారు. ఇందుకు సంబంధించిన పూర్తివివరాలు ఈ రోజు కెరటం న్యూస్‌లో..

(ఖమ్మం నుండి వనం నాగయ్య-కెరటం న్యూస్):




# ముగ్ధ మనోహారం

## ఖమ్మంలో మరో అతిపెద్ద వస్త్ర ప్రపంచం

## ప్రముఖ ఫ్యాషన్ డిజైనర్ శశి వంగపల్లికి చెందిన 'ముగ్ధ' షాపింగ్ మాల్ ప్రారంభం నేడే..







### ఖమ్మం గుమ్మంలో నేడే 'ముగ్ధ' షోరూం ప్రారంభం..

ప్రముఖ ఫ్యాషన్ డిజైనర్, ఎందరో అగ్రశ్రేణి సినీ హీరోయిన్లకు ఫ్యాషన్ డిజైనర్‌గా పేరున్న శశి వంగపల్లికి చెందిన 'ముగ్ధ' షోరూం నేడు ఖమ్మంలో ప్రారంభం కానుంది. దేవాలయన్ని పోలిన భారీ, పటిష్టమైన సినీ సెట్టింగ్‌తో రూపుదిద్దుకుని ఇంత వరకూ ఎక్కడా కనీవినీ ఎరుగని రీతిలో చూడముచ్చటగా, భక్తి పారవశ్యంతో అతివల మనసు గెలిచేలా నిర్మాణం పూర్తిచేసుకున్న 'ముగ్ధ' షోరూం





చూరులను కట్టిపడేస్తోంది. దేవాలయం పైన చెక్కిన శిల్పాలున్నట్టుగా వివిధ రకాల ఆకృతులు ఈ షోరూంపై దర్శనమిస్తున్నాయి. షోరూంకు రక్షణగా కాపలాగా ఉన్నట్టుగా రెండు గజరాజులు(ఏనుగులు) అద్భుతమైన రీతిలో శిల్పాలను చెక్కారు. కస్టమర్లు లోపలికి వెళ్లగానే విద్యుత్ దీపాల వెలుగుల్లో ధగధగ మెరుస్తూ దాదాపు పది అడుగుల ఎత్తులో కొలువై ఉన్న శ్రీ వేంకటేశ్వర స్వామి అద్భుతమైన విగ్రహం సాక్షాత్కరించేలా షోరూం వినూత్నంగా నిర్మించారు. మహిళాలోకానికి ఒక పక్క భక్తి మరోపక్క వారి మనసు మెచ్చేలా, నచ్చేలా వివిధ రకాల పట్టు చీరలు వివిధ డిజైన్లతో దర్శనమిచ్చేలా షోరూం నిర్వహణ ఏర్పాట్లు చేశారు. వివిధ అంతస్తుల్లో మరెక్కడా లేని విధంగా కండ్లు మిరుమిట్లు గొలిపేలా వివిధ రకాల పట్టు చీరలు తళుకులీనుతున్నాయి. ఒక్క మాటలో చెప్పాలంటే 'ముగ్ధ' షోరూం నిర్మాణమే ఒక అద్భుతమని ఖమ్మం పట్టణ ప్రజలు చర్చించుకుంటున్నారు.



### ప్రత్యేక పట్టు చీరల ప్రపంచం 'ముగ్ధ'

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాలలో అగ్రశ్రేణి వస్త్ర వ్యాపారాన్ని కలిగిన 'ముగ్ధ' తన 24వ బ్రాంచ్‌ను నేడు ఖమ్మంలో సగర్వంగా ప్రారంభించుకునేందుకు సిద్ధమైంది. ఖమ్మం ప్రజలు మెచ్చేలా అన్ని రకాల వస్త్రాలు అందుబాటులో ఉంచారు. ప్రముఖ ఫ్యాషన్ డిజైనర్ శశి వంగపల్లికి చెందిన 'ముగ్ధ' షోరూంలో అనేక రకాల పట్టుచీరలకు నిలయంగా మారింది. ముఖ్యంగా కంచిపట్టు చీరలు, గద్వాల్ పట్టుచీరలు, లైట్ వెయిట్ పట్టుచీరలు, గద్వాల్ స్పెషల్ పట్టుచీరలు, 'ముగ్ధ'వారి ప్రత్యేక ఫ్యాన్సీ చీరలు, వరలక్ష్మి వ్రతం పట్టుచీరలు, వెరైటీ ఫ్యాన్సీ చీరలు, కాంచీపురం పట్టుచీరలు, పెండి కూతరు ప్రత్యేక పట్టుచీరలు, 'ముగ్ధ'వారి స్పెషల్ చీరలు, వెడ్డింగ్ కలెక్షన్స్ ఇలా చాలా రకాల పట్టు చీరలు ఇక్కడ లభిస్తున్నాయి. పట్టుచీరల ప్రపంచంలో తిరుగులేని అగ్రశ్రేణి షోరూంగా మరింతగా ఎదగాలని కోరుకుందాం...




